16న గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయండి

ఏఐకెయంయస్, పివోడబ్ల్యూ ప్రజా సంఘాల పిలుపు

విశాలాంధ్ర-పలాస : సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న దేశ వ్యాప్తంగా జరగబోయే పారిశ్రామిక సమ్మెను, గ్రామీణ భారత్ బంద్‌లను విజయవంతం చేయాలని ఏఐకెయంయస్, పీవోడబ్ల్యూ, ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం పలాస మండలం మాకన్నపల్లిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ల లాభాలను పెంచే కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాలని, మోడీ ఇచ్చిన హామీలు, చేసిన వాగ్దానాల మోసాన్ని ఎండగట్టాలని కేంద్రంలో ఆర్ఎస్ఎస్ బిజెపి మోడీ ప్రభుత్వం అధికారానికి వచ్చిన ఈ పదేళ్ల కాలంలో మతం ముసుగులో తన హిందుత్వ విద్వేష రాజకీయ చదరంగంతో దేశాన్ని కార్పొరేటీకరిస్తోందని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెడుతోందని ఏఐకెయంయస్, జిల్లా నాయకులు గొరకల బాలకృష్ణ, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.కుసుమ విమర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కుత్తుం హేమక్క, రాపాక మాధవరావు, పోతనపల్లి మల్లేశ్వరరావు, కె.ధర్మారావు, జానకమ్మ, ఇందిర, సీతమ్మ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

జగదీష్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ. 2.20లక్షలు అందజేత

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: మండలం హరిశ్చంద్రపురం పంచాయతీ చిన్న హరిశ్చంద్రపురం గ్రామానికి చెందిన ఉప్పాడ జగదీష్ రోడ్డు ప్రమాధంలో తీవ్రంగా గాయపడడంతో వైద్యఖర్చులు నిమిత్తం సీఎం రిలీఫ్ పండ్ కింద రూ. 2.20.000లు చెక్కును మంగళవారం దువ్వాడ శ్రీనివాస్ జగదీష్ తల్లి పార్వతికి అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన తమకు సర్పంచ్ గురువెల్లి కేశవరావు, ఎంపీటీసీలు పూజారి సత్యం, బగాది దివాకర్‌లు ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌కు చెప్పి ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందజేస్తామని నాడు మాట ఇచ్చారని నేడు ఆ మాటను నిలబెట్టుకున్నారని ఉప్పాడ జగదీష్ తల్లి పార్వతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షులు బాడాన మురళి, మండల పార్టీ అధ్యక్షుడు నూక సత్యరాజు, తదితరులు పాల్గొన్నారు.

క్యాంపస్ డ్రైవ్‌లో కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల విజయ కేతనం

రూ. 7.25 లక్షల వార్షిక వేతనంతో ఇంటెల్లిపాట్ సాఫ్ట్‌వేర్‌కు విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : నగరంలోని అరసవిల్లి జంక్షన్‌లో ఉన్న కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో డిగ్రీ చివరి ఏడాది చదువుతున్న 8మంది విద్యార్థినిలు 7.25 లక్షల వార్షిక వేతనంతో ఇంటెల్లిపాట్‌కు ఎంపిక అయినట్లు కళాశాల డైరెక్టర్ బిఎస్ చక్రవర్తి,ప్రిన్సిపాల్ కె శివ శంకర్ తెలియజేసారు. వీరిద్దరూ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థినిలు ఎంపికవడంపట్ల ఆనందం వ్యక్తం చేసి అభినందించారు. తల్లితండ్రుల కలలను నిజం చేయడంలో తమ కాకినాడ ఆదిత్య ముందు ఉంటుందన్నారు,విద్యార్థులు ఇలాంటి ఉద్యోగాలు సాధించడానికి ముఖ్య కారణం విద్యార్థి తమ కళాశాలలో చేరిన మొదటిరోజు నుండి క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ ఇవ్వడం ప్రారంభిస్తామన్నారు,ఎప్పటికప్పుడు వస్తున్నా సాంకేతిక టెక్నాలజీలను అందిపుచ్చుకొని విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామన్నారు దానితోపాటు ప్రతి విద్యార్థి పై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. క్యాంపస్ కొలువులే కాకుండా యూనివర్సిటీ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో కూడా జిల్లా మొదటి స్థానంలో ఉంటుందన్నారు.కార్యక్రమంలో సెంట్రల్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కిశోర్, ఎల్.ప్రసాద్‌రావు పాల్గొన్నారు. ఎంపిక అయిన విద్యార్థినిలను ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డా.ఎన్. శేషారెడ్డి, సెక్రటరి డా.ఎన్.సుగుణా రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డా.బి.ఈ.వి.ఎల్ నాయుడు అభినందించారు.

న్యాయవాదుల వంటా, వార్పు

విశాలాంధ్ర-ఆమదాలవలస : టైటిల్ యాక్ట్ 2023 రద్దు చేయాలని న్యాయ వాదులు గత కొంతకాలంగా వివిధ రూపాల్లో నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం జూనియర్ సివిల్ చేర్చుకోర్టు ఆవరణలో వంట మార్పు చేస్తూ ప్రభుత్వా నికి నిరసన తెలిపారు. టైటిల్ యాక్ట్ రద్దు చేయాలని కోరుతూ నినాదాలు చేశారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని బార్ అసోసియేషన్ అధ్య క్షులు కణితి విజయలక్ష్మి బాయి ఆద్వర్యం లో మంగళవారం కోర్టు ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నూతనంగా తీసు కువచ్చిన టైటిల్ యాక్ట్ 2023 న్యాయవాదు లపై గొడ్డలి పెట్టుగా ఉందని వారు ఆరోపిం చారు. ఈ చట్టం సివిల్ కోర్టు పరిధి నుండి పూర్తిగా లిటిగేషన్ తప్పించి ప్రభుత్వమే ఒక ప్రత్యేక అధికారిని నియమించి లిటిగెంట్ పబ్లిక్ యొక్క ఆస్తిపై హక్కును పరిష్కరించి తీర్పు వెలువరించే అధికారం అధికారికి ఇవ్వ బడింది. సివిల్ కోర్టులను తప్పించి కేవలం హైకోర్టుకు మాత్రమే అధికారం ఉన్నట్టు చట్టం లో పొందు పరచ డాన్ని తప్పుపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో సీనియర్ జూనియర్ న్యాయ వాదులు ఉన్నారు.

యాదేచ్చగా మట్టి తరలింపు

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : గ్రామీణ ప్రాంతంలో మట్టి మాఫియా రెచ్చిపోతుంది. చెరువు గర్భం నుండి నిబంధనలకు విరుద్ధంగా మట్టిని తరలిస్తూ అందినకాడికి దోచుకుంటున్నారు. బెండి పంచాయతీ మహాదేవిపురం గ్రామానికి చెందిన పోలినాయుడు చెరువు నుండి యథేచ్ఛగా మట్టి అక్రమ రవాణా జరుగుతుంది. చెరువు గర్భంలో మట్టి తీయాలంటే సంబంధిత అధికారులు నుండి అనుమతులు పొందవలసి ఉంటుంది. అది కూడా ప్రభుత్వ పరిధిలో భవనాలు నిర్మాణం వంటి కట్టడాలకు మట్టిని వినియోగించాల్సి ఉంటుంది. అయితే ఒక స్థానిక ప్రజాప్రతినిధి భారీ స్థాయిలో నిర్వహిస్తున్న ఇటుక తయారీ కి మట్టిని తరలిస్తుండడం చర్చనీయాంశంగా మారింది. అధికార పార్టీ ప్రజాప్రతినిధికి చెందిన ఇటుక పరిశ్రమలకు మట్టిని అమ్ముకుంటూ అధికార పార్టీ పెద్దలు జేబులు నింపుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఉపాధి హామీ పథకం పనులు గ్రామాల్లో అమలు జరుగుతున్నప్పుడు నుండి గ్రామీణ పేదలకు ఉపాధి దొరుకుతుంది. చెరువులు, కాలువల్లో ఉపాధి కూలీలు ద్వారా మట్టిని తీసి లోతు చేసే కార్యక్రమాలు చేపడుతున్నారు. స్థానికంగా పేదలకు వ్యవసాయ పనులు లేని సమయంలో ఉపాధి లభించడంతో పాటు చెరువు లోతు జరిగి నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది. అయితే ఇలా ఉపాధి కూలీలు నోట్లో మట్టికొటి చెరువు మట్టి తరలింతుకొని పోవడం వలన కూలీలకు పనులు స్థానికంగా దొరకని పరిస్థితి ఉందని ఉపాధి కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహాదేవిపురం చెరువులోని మట్టిని రూ. 6 లక్షలకు అమ్ముకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి మట్టి తరలిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులపై రాజకీయ ఒత్తిడి కారణంగా చర్యలు లేవనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ విషయమై ఉప తహసీల్దార్ వాయిలపల్లి గిరిరాజ్ ను వివరణ కోరగా మహాదేవిపురం పోలినాయుడు చెరువు నుండి మట్టి ట్రాక్టర్లు ద్వారా తరలిపోతున్నట్లు మా దృష్టికి రావడంతో స్థానిక విఆర్ఓ ను క్షేత్ర పరిశీలనకు పంపించామని, ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : అనారోగ్యంతో మరణించిన కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని జిల్లా ఎస్పీ జి ఆర్ రాధిక పేర్కొన్నారు. ఆర్మ్ రిజర్వ్ పోలీస్ విభాగంలో ఏఆర్ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తు అనారోగ్యంతో మరణించిన బెన్నయ్య కుటుంబ సభ్యులకు ప్రభుత్వం నుండీ మంజూరు అయిన ఫ్లాగ్ ఫండ్ 25 వేలు, విడో ఫండ్ 50వేలు మొత్తానికి 75వేల రూపాయల నగదు చెక్కులను మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో బెన్నయ్య కుటుంబ సభ్యులకు నకు ఎస్పీ చేతుల మీదుగా అందజేసారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బెన్నాయ అనారోగ్యంతో మరణించడం బాధాకరం అని కుటుంబ సభ్యులకు అన్నివేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. రావల్సిన మిగిలిన ప్రయోజనలు త్వరగా కుటుంబ సభ్యులకు అందేటట్టలు చర్యలు తీసుకోవాలని సిబ్బందినీ అదేశించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపి ధైర్యంగా ఉండాలని పోలీసు శాఖ అండగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ సిహెచ్ గోపినాథ్, ఏఏఓ శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

బీఎల్‌వోలు, సూపర్ వైజర్‌లతో తహశీల్దార్ సమావేశం

విశాలాంధ్ర-రణస్థలం : మండలంలో వున్న 87 మంది బీఎల్‌వోలు, సూపర్ వైజర్ లతో తహసీల్దార్ రామారావు సమావేశం నిర్వహించారు. ప్రతి బీఎల్‌వోకి కి తుది ప్రచారణ అయిన ఓటర్లు జాబితాను పరిశీలించి మరణించిన ఓటర్లు గాని, డబల్, సిఫ్ట్ అయిన ఓటర్లు గుర్తించి ఫారం-7లు, ఫొటోస్, చిరునామా, పేరు మార్పులు, హౌస్ నెంబర్ కరెక్షన్ వుంటే ఫారం-8లు అప్లై చేసి మంచి ఓటర్ జాబితా తయారు చేయవలిసినదిగా ఆదేశించారు. అలాగే పోలింగ్ కేంద్రం మౌళిక సదుపాయాలు, క్రిటికల్ పోలింగ్ కేంద్రం పరిశీలించవాలేనని తెలిపినారు. ఓటర్ జాబితాలో ప్రతి డెలేషన్ చేసినప్పుడు జాగ్రత్తగా విచారణ చేయవలసినదిగా ఆదేశాలు చేశారు. వీరితోపాటు డీటీ శ్రీనివాసరావు ఉన్నారు.

ప్రాపర్టీ కార్డులు పంపిణీ చేసిన సర్పంచ్

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : మండలం నౌపడ గ్రామపంచాయతీ పరిధిలో కల జగన్నాధపురం స్కూల్ వద్ద సర్పంచ్ పిలక బృందా రవికుమార్ రెడ్డి చేతులు మీదుగా ప్రాపర్టీ కార్డ్స్ ప్రజలకు అందజేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయితీ సెక్రటరీ, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర-సోంపేట : కంచిలి మండలం అంపురం గ్రామ సచివాలయం పరిధిలో అంపురం పంచాయతీ ఎన్.ఎం.పురం కాలనీ, గోర్జివీధిలో 15వ ఆర్థిక సంఘ పంచాయతీ నిధులు 3.5 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి సర్పంచ్ మద్ది మోహిని అప్పారావు, ఎంపీపీ పైల దేవదాసురెడ్డి భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వజ్జ మృత్యుంజయరావు, ఎఎంసి చైర్మన్ లడ్డుకేశవపాత్రో, మండల జెసిఎస్ కన్వీనర్ కొనపల సురేష్, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు దుర్గాశి ధర్మారావు, మద్ది ఆదినారాయణ తదితర గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే వైసీపీ ప్రభుత్వ ధ్యేయం

- జిల్లా పరిషత్ చైర్పర్సన్,ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా విజయ సాయిరాజ్

విశాలాంధ్ర-కవిటి : గ్రామాల అభివృద్ధే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని జిల్లా పరిషత్ చైర్పర్సన్, ఇచ్ఛాపురం నియోజకవర్గ వైయస్సార్‌సీపి సమన్వయకర్త పిరియా విజయ సాయిరాజ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని బి గొనపపుట్టుగ పంచాయితీలోని లొట్టిపుట్టుగ, పత్రిపుట్టుగ గ్రామాలలోని గ్రామ దేవత అయిన శ్రీ శ్రీ శ్రీ బొడ్డురాలమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లొట్టిపుట్టుగ, పత్రిపుట్టుగ, బంజు పుట్టుగ, తడకపుట్టుగ గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు ఆమె చేతుల మీదుగా శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బద్రి ప్రకాష్, గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు, వైయస్సార్ సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లోకేష్‌కు సమస్యల వినతిపత్రం అందజేత

విశాలాంధ్ర-జలుమూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను నరసన్నపేటలో జరిగిన శంఖారావం సభ ప్రాంగణంలో దివ్యాంగుల సమస్యలపై తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక పరిష్కరించవలసిన సమస్యలపై కింజరాపు రామ్మోహన్ నాయుడు, బగ్గు రమణమూర్తి అధ్యక్షన వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా దివ్యాంగుల విభాగం అధ్యక్షులు గురుబిల్లి రమణమూర్తి, దివ్యాంగుల రాష్ట్ర కమిటీ సభ్యులు సాయికుమార్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

అర్హత ఉన్న జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు

కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: అర్హత ఉన్న జర్నలిస్టులకు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఇళ్ళ స్థలాలను మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్ అన్నారు. మంగళవారం కలెక్టరెట్ సమావేశ మందిరంలో ప్రభుత్వం జర్నలిస్టులకు అందజేస్తున్న హౌస్ సైట్స్ కు సంబంధించి జర్నలిస్ట్ హౌసింగ్ స్కీం జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఎం.గణపతిరావు, ఆర్డిఓ సి.హెచ్ రంగయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జి.ఓ.ఎం.ఎస్ నెంబర్ 535లో ఉన్న అన్ని నిబంధనలను పాటించి అర్హత ఉన్న జర్నలిస్టులకు హౌసింగ్ సైట్స్ ఇవ్వడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు జిల్లాలో అర్హత ఉన్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో పనిచేస్తున్న జర్నలిస్టులు, ఫ్రీలాన్సర్స్, వెటరన్ పాత్రికేయులకు ప్రభుత్వ ఉత్తర్వులలో పొందుపరిచిన అర్హతలు, నిబంధనల ప్రకారం దరఖాస్తులు పూర్తి చేసిన వారికి హౌస్ సైట్స్ కేటాయిస్తామన్నారు. 5 సంవత్సరాల అక్రిడేషన్ అనుభవం కల్గిన వారిని కమీషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, విజయవాడ వారు గుర్తించి పంపిన ప్రాథమిక జాబితాను పరిశీలించిన అనంతరం తుది జాబితా మేరకు ఇంటి స్థలాలివ్వడం జరుగుతుందన్నారు. సమాచార పౌర సంబంధాల శాఖ కమీషనర్, విజయవాడ వారి కార్యాలయం నుంచి ప్రాథమిక వెరిఫికేషన్ జరిగి జిల్లాకు 326 దరఖాస్తులు రావడం జరిగిందన్నారు. జిల్లాకు వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వ ఆదేశాల మేరకు సంబంధిత జాబితాలను ఆర్డిఓ / సబ్ కలెక్టర్‌లకు పంపించి పరిశీలన చేయడం జరుగుతుందన్నారు. అనంతరం అర్హత ఉన్న వారికి ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటా మన్నారు. అర్హత కలిగిన జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించేందు అవసరమైన స్థలాన్ని సేకరించాలని ఆర్డీవోలను కలెక్టర్ ఆదేశించారు. అర్హత ఉన్న ప్రతిఒక్కరికి ఇళ్ల స్థలాలు అందించేందుకు చర్యలు తీసుకుంటా మన్నారు. ఈ సమావేశంలో జూమ్ ద్వారా టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, పలాస ఆర్డీఓ కార్యాలయ ప్రతినిధి హాజరైయ్యారు. కమిటీ సభ్యులు ఎబిఆర్ సీనియర్ రిపోర్టర్ ఎస్. జోగినాయుడు, ఎన్టివి స్టాఫ్ రిపోర్టర్ వి సన్యాసి నాయుడు, డిఐపిఆర్ఓ కె చెన్నకేశవ రావు, డిపిఆర్ఓ కె బాల మాన్ సింగ్, డివిజనల్ పిఆర్ఓ, ఎన్.రాజు, పిఆర్ఓ సత్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అశాస్త్రీయ విద్యావిధానాలు విడనాడాలి

ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎస్వి రమణ

విశాలాంధ్ర-ఆమదాలవలస : అశాస్త్రీయ విద్యా విధానాలను ప్రభుత్వం అమలు చేస్తుందని వాటిని విడనాడి, అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేయాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎస్వి రమణ ప్రభు త్వానికి డిమాండ్ చేశారు. మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న ప్పుడు ఎన్నో పోరాటాలు చేసి చివరకు ఆనా టి ఎస్టియు రాష్ట్ర అధ్యక్షులు కత్తి నరసిం హారెడ్డి ఆమరణ దీక్ష కుదిరితే ప్రభుత్వం అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేసిందని గుర్తు చేశారు. ఆ సర్వీసు కాలానికి రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇచ్చారని ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు ఎస్వీ రమణమూర్తి ఆ ప్రకటనలో తెలియజేశారు. ఆయన తనయుడు నేటి ముఖ్యమంత్రి ఈమధ్యకాలంలో అప్రెంటిస్ విధానాన్ని పునరుద్ధరించి ఉపాధ్యాయులచే వెట్టి చాకిరి విధానానికి తెరలేపారని విమ ర్శించారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు సుమారు 3కోట్ల రూపాయలు బకాయిలు పడి మెగా డీఎస్సీ పేరుతో మినీ డీఎస్సీ ని ప్రక టించటం విచారకరమన్నారు. పాలకులు ఈ విషయమై పునరాలోచన చేయాలని కోరారు. అప్రెంటిస్ విధానాన్ని రద్దుచేసి పాత విధా నాన్ని కొనసాగించాలని ఆ ప్రకటనలో డిమాండ్ చేశారు. అశాస్త్రీయ విద్యా విధానాలు విద్యా రంగంలో ప్రవేశపెడితే ఉపాధ్యాయులు మరో ఉద్యమం చేపట్టవలసి ఉంటుందని హెచ్చరించారు. ప్రభుత్వం ఉద్యోగుల విద్యారంగంపై పునరాలోచన చేసి అప్రెంటిస్ విధానం రద్దు చేయాలని కోరారు.

జేఈఈ మెయిన్స్‌లో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో ఐఐటీ సూపర్ 60 విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. సీతంపేట, ఐటీడీఏ ఆధ్వర్యంలో శ్రీకాకుళం వైటీసీలో నిర్వహిస్తున్న ఐఐటీ సూపర్ 60 విద్యార్థుల్లో 30 మంది మెయిన్స్ పరీక్షకు హాజరవ్వగా 20 మంది జేఈఈ అడ్వాన్స్ కు అర్హత సాధించారు. వీరిలో 6గురికి భారతదేశంలోని ప్రముఖ ఎన్ఐటీ కళాశాలల్లో సీట్లు వస్తాయని కళాశాల కోర్స్ డైరెక్టర్ మురళీబాబు తెలిపారు. ఈ ఏడాది ద్వీతీయ సంవత్సరం విద్యార్థులకు కోర్స్ చాలా ఆలస్యంగా ప్రారంభించామని, అయినప్పటికీ కోర్సు ప్రారంభించిన 5 నెలల్లోనే 20 మంది విద్యార్థులు అడ్వాన్స్డ్ కు అర్హత సాధించడం గొప్ప విషయమని ఐటిడిఎ పీవో కల్పనకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా అర్హత సాధించిన విద్యార్థులను, సీట్లు సాధించిన విద్యార్థులను పీవో ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రంలోని అన్ని ఐటిడిఎల పరిధిలో నిర్వహిస్తున్న ఐఐటీ కోర్సుల కళాశాలల్లో సీతంపేట, ఐటిడిఎ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కళాశాల ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు. కళాశాల బోధనా సిబ్బందిని పీవో ప్రత్యేకంగా అభినందించారు.

కుప్పల సాయికి 99.57 శాతం మార్కులు..

సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం అంట్లవరం గ్రామానికి చెందిన కప్పల సాయికి, మంగళవారం విడుదలైన జెఈ మెయిన్స్ ఫలితాల్లో 99.57 శాతం మార్కులు సాధించారు. భవన నిర్మాణం కుటుంబానికి చెందిన మల్లేసు, లక్ష్మిల కుమారుడు కప్పల సాయికుమార్ 10వ తరగతి వరకు శ్రీకాకుళం గురుజాడ ఎడ్యుకేషనల్ సొసైటీలో, ఇంటర్మీడియేట్ రాజమండ్రి తిరుమల విద్యా సంస్థలలో చదివాడు. తల్లిదండ్రులిద్దరూ హైదరాబాద్‌లో భవన నిర్మాణ రంగంలో కూలీలుగా పని చేస్తున్నారు. ర్యాంకు సాధించిన సాయికి గ్రామస్తులు అభినందించారు. జెఈఈ అడ్వాన్స్లో ర్యాంక్ కొట్టి ఐఐటిలో చదవడమే తన లక్ష్యమని విద్యార్థి తెలిపాడు.

కవిటి : మండలంలోని బల్లిపుట్టుగ గ్రామానికి చెందిన మార్పు సాయి స్ఫూర్తి మంగళవారం విడుదలైన జెఈఈ మెయిన్స్ ఫలితాలలో 97.08 మార్కులు సాధించి సత్తా చాటింది. సాయి స్ఫూర్తి ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో, 8 నుండి 10వ తరగతి వరకు బోరివంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంటర్మీడియట్ విశాఖపట్నంలోని తిరుమల జూనియర్ కళాశాలలో విద్యాభ్యాసం చేసింది. తల్లితండ్రులు మార్పు వెంకటేష్, బిందు మాధవి వ్యవసాయ కుటుంబం. సాయి స్ఫూర్తి జేఈఈ మెయిన్స్‌లో మంచి ప్రతిభ కనబరిచినందున తల్లిదండ్రులు వెంకటేష్, బిందు మాదవి, అధ్యాపక సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది చిత్త శుద్ధితో, నిబద్ధతతో అప్రమత్తంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. మనజీర్ జిలాని సమూన్ అన్నారు. జిల్లాలో అందుతున్న వైద్య సేవలు, నెలవారీ లక్ష్యాలు, ప్రగతి తదితర అంశాలపై మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య శాఖపై సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత, ప్రసవాల సంఖ్య, జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య శ్రీ, మదర్ అండ్ చైల్డ్ హెల్త్ సేవలు, వెల్ నెస్ కేంద్రాలు, 104, 108 పనితీరుపై సంబంధిత వైద్యాధికారు లతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి వైద్య సేవలందించే ఫ్యామిలీ ఫిజిషయన్ విధానం, అలాగే ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 14 రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు, మందుల పంపిణీ గురించి తెలుసుకున్నారు. అసంక్రమిత వ్యాధుల సర్వే, ఆయుష్మాన్ భారత్ సర్వే, ఎఎన్ఎం, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది సంఖ్య, ఖాళీల వివరాలు అడిగారు. ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది పనితీరును మెరుగుపరచాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి రికార్డులు సక్రమంగా నిర్వహించాలని, మాతా శిశు మరణాల నివారణలో భాగంగా ప్రసవాలన్నీ ప్రభుత్వాస్పత్రుల్లోనే జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి గనక ఆరోగ్య కేంద్రాల్లో ఓపీ సేవలు పెరగాలని పేర్కొన్నారు. వైద్యాధి కారులు కూడా పనితీరును మెరుగుపరుచుకుని ప్రజలకు మరింత నాణ్యమైన సేవలు అందించాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు తమ పరిధిలోని గర్భిణులకు స్కానింగ్, గైనికాలజిస్ట్ వైద్య సేవలను ఉచితంగా అందించా లన్నారు. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య శ్రీ ద్వారా అందించే వైద్య సదుపాలయాలను మరింత మంది సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. మెరుగైన వైద్య సేవలు అందించడం ద్వారా ప్రజలలో మంచి డాక్టర్లుగా పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. సమావేశంలో డిఎంహెచ్ఓ డా.బి.మీనాక్షి, డిప్యూటీ డిఎంహెచ్ఓ ప్రసాదరావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సి.పి.శ్రీదేవి, డిపిఎంఓ వెంకట లక్ష్మి, ఆరోగ్య శ్రీ కో ఆర్డినేటర్ ప్రకాశరావు, మాస్ మీడియా అధికారి పైడి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఇచ్చిన హామీలను జీవోలుగా మార్చి అమలుచేయాలి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: మున్సిపల్ కార్మికుల సమ్మెలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను, జీవోలుగా మార్చి అమలు చేయాలని ఏఐటీయుసీ శ్రీకాకుళం జిల్లా నాయకులు టి.తిరుపతిరావు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణి. అప్పలరాజు లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మిక సంఘాలతో ప్రభుత్వం పలు దఫాలుగా చర్చలు జరిపిందని, అందులో భాగంగా డిమాండ్లు అంగీకరించి 45 రోజులు దాటుతున్న ప్రభుత్వం స్పదించకపోవడం అన్యాయం అని అన్నారు. ఇచ్చిన హామీల ప్రకారం జీతాలు పెంచి కార్మికుల తాలూకా దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం చెయ్యాలని శ్రీకాకుళం నగర పాలక సంస్థ కార్యాలయం దగ్గర మంగళవారం ధర్నా చేపట్టారు. మున్సిపల్ కార్మికులకు ఐడీ కార్డులు మంజూరు చెయ్యాలని, స్వచ్ఛ ఆంధ్ర క్లాప్ డ్రైవర్లకు, ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు, శానిటరీ మేస్త్రిలను సుపర్వైజర్లుగా గుర్తించాలని, విలీన మున్సిపల్ కార్మికులు కు (డి డివిజన్) ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ గౌరవ సలహాదారు చిక్కాల గోవిందరావు, మున్సిపల్ నాయకులు ఎం.రాఘవ, జె.గురుమూర్తి, కె.వేణుగోపాల్, ఆర్.గణేష్, ఏ. పెద్ద మణి, రామచంద్ర, రసూల్, తరకేశ్వరరావు, రమణ, మంగవేణి, పొలవతి, సరస్వతి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతలుగా అమ్మాయిలు ముందుకు రావడం హర్షనీయం

స్ఫూర్తి దాతలుగా, రక్తదాతలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : స్థానిక గురజాడ విద్యాసంస్థల అనుబంధమైన గాయత్రి మేనేజ్మెంట్ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు సుమారు 300 మంది పాల్గొని యువతను స్ఫూర్తిగా తీసుకొని రక్తదానం చెయ్యటానికి ముందుకు రావటం హర్షణీయమని ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ పి జగన్ మోహన్ రావు అన్నారు. ఈ సందర్బంగా రక్తదాన శిబిరాన్ని కళాశాల అధినేత స్వామి నాయుడు , లైన్స్ క్లబ్ సెంట్రల్ అధ్యక్షులు పొన్నాడ రవికుమార్, జెసిఐ శ్రీకాకుళం మెయిన్ అధ్యక్షులు కూన అనిల్ కుమార్ తో పాటు, ప్రారంభించి మాట్లాడుతూ శ్రీకాకుళంలో రక్త కొరత ఎక్కువగా ఉందని , రక్త దాతలు సహృదయంతో ఆలోచించి యువతను స్ఫూర్తిగా తీసుకొని రక్తదానానికై స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు. అలాగే పత్రిక రంగాల్లో ఉంటూ నిత్య సేవలు చేయటం కష్టతరమని అందుకు శివతేజని అభినందించాలన్నారు. గాయత్రి కళాశాలల అధినేత స్వామి నాయుడు, డైరెక్టర్ సంయుక్త, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పూలఖండం శ్రీనివాస్ లు మాట్లాడుతూ ప్రతి ఆరు నెలలకు గాయత్రి విద్యాసంస్థలలో రక్తదాన సేవలు మా విద్యార్థుల ద్వారా అందిస్తున్నామని, అందుకు ప్రతి ఒక్క విద్యార్థినినీ అభినందించక తప్పదన్నారు. శ్రీకాకుళం ఇండియన్ రెడ్ క్రాస్ అలాగే లైన్స్ క్లబ్ సెంట్రల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరుగుతుండడం ఆనందంగా ఉందని, సిక్కోలు స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు ప్రతి ఒక్క విద్యార్థికి రక్తదానంపై అవగాహన కల్పించడం గొప్ప విషయమని, ఈ మహెూత్తర కార్యక్రమానికి అలాగే ఈ రక్తదాన శిబిరం విజయవంతమవ్వడానికి ముఖ్య పాత్ర పోషించిన ఉర్లం. శివతేజకు కృతజ్ఞతలు తెలిపారు. లైన్స్ క్లబ్ సెంట్రల్ అధ్యక్షులు పొన్నాడ రవికుమార్ మాట్లాడుతూ గురజాడ విద్య సంస్థల యాజమాన్యానికి కృతజ్ఞతలని విద్యార్థిని విద్యార్థులు చదువులు, క్రీడలతో పాటు సేవా రంగాల్లో కూడా ముందుండాలని, విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, బీఈడీ ప్రిన్సిపల్ రంగారావు, గౌరీ శంకర్, కంప్యూటర్ విభాగం నాయుడు విద్యార్థిని విద్యార్థులు, కళాశాల విద్యార్థి విభాగం కోఆర్డినేటర్ పాడుగు చరణ్, సిక్కోలు స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షులు సిల్లా రమేష్, గిరీష్, లైన్స్ క్లబ్ సెంట్రల్ ట్రెజరర్ శిల్లామణి, లైన్స్ బ్లడ్ బ్యాంక్ మేనేజర్ కొంతం సునీల్, జాతీయ యువజన అవార్డు గ్రహీత ఇండియన్ రెడ్ క్రాస్ శ్రీకాకుళం వెంకి చైతన్య, పవన్, టెక్నీషియన్స్ తదితరులు పాల్గొన్నారు.

పలాసలో రసవత్తర రాజకీయం

రెండు పార్టీల మధ్య గట్టి పోటీ

విశాలాంధ్ర-పలాస: నియోజకవర్గంలో రాజకీయాలు రోజుకో మలుపు తిరుగుతుండ డంతో రాజకీయ సమీకరణలు మారుతున్నాయి. దీంతో వైసీపీ, టీడీపీ, జనసేన కూటమిల మధ్య అసెంబ్లీ ఎన్నికల్లో గట్టి పోటీ నెలకొనే వాతా వరణం నెలకొందని పరిశీలకులు భావిస్తున్నారు. సభలు, సమావేశాలు నిర్వహణకు రెండు రాజకీయ పక్షాలు ఆర్థిక వనరులు భారీగానే వెచ్చిస్తుండడంతో రాజకీయ వాతా వరణం వేడెక్కింది. ఈ మధ్య కాలంలో పలాసలో సి.ఎం వై.ఎస్.జగన్మోహనరెడ్డి సభ, వైసీపీ బస్సు యాత్ర సభ జరిగింది. అదే విధంగా శంఖారావం పేరుతో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సభలో పాల్గొన్నారు. ఈసభకు టీడీపీ శ్రేణులతో పాటు జనసేన శ్రేణులు కూడా పాల్గొన్నారు. రెండు రాజకీయ పక్షాలు ఒకరిపై నొకరు విమర్శలతో దుమ్మెత్తి పోసుకున్నారు. ఇక వైసీపీ, టీడీపీ పార్టీల్లో వర్గ విభేదాలు, నాయకత్వ లోపాలు, గ్రామస్థాయిలో ఉండడంతో వైసీపీ శ్రేణులు టీడీపీ వైపు, టీడీపీ శ్రేణులు వైసీపీ వైపు చేరిపోతున్నారు. ఇక రెండు పార్టీల్లోను వారివారి పార్టీ పూర్వపు కార్యకర్తలకే మళ్లీ పార్టీ కండువాలు కప్పి పార్టీలో చేర్పులు అయినట్టు ప్రకటిస్తున్నారన్న విమర్శలు కూడా లేకపోలేదు. దీనిపై ప్రజలు, రెండు పార్టీల్లోని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. అధికార పార్టీకి చెందిన మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును వ్యక్తిగతంగా వ్యతిరేకించే దువ్వాడ శ్రీకాంత్ వర్గీయులు మంత్రిని ఒడించేందుకు అసెంబ్లీ ఎన్నికలు రాక కోసం ఎదురు చూస్తున్నట్లు ఆయన వర్గీయులు నియోజకవర్గంలో బహిరంగం గా మాట్లాడు తున్నారు. ఇటీవల టి.వి.చానల్స్‌లో యూ ట్యూబ్‌లో కూడా మంత్రికి వ్యతిరేకంగా మాట్లాడారు కూడా. టీడీపీ, జనసేన కూటమి అభ్యర్థి గౌతు శిరీషా విషయానికి వచ్చే సరికి టీడీపీ టిక్కెట్ కోసం ఎదురు చూస్తున్న విశ్రాంతి ఉన్నతాధికారి, అగ్నికుల క్షత్రియ సంఘం నాయకులు జుత్తు తాతారావు వర్గీయులు గౌతు శిరీషా ఒటమే ధ్యేయంగా ఎన్నికల్లో పనిచేసే అవకావాలున్నాయని బయట ప్రచారం జరుగుతోంది. ఇలా రెండు పార్టీల్లోను నియోజక వర్గంలో అసమ్మతి బుసలు కొడుతుండడంతో ఈ ఎన్నికలు ఆసక్తికరంగా జరిగే అవకాశాలు ఉన్నాయి. రెండు పార్టీలు మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. 2019 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు మరో 60 రోజుల్లో జరిగే ఎన్నికలు రెండు పార్టీలకు భిన్నంగా ఉంటాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

ప్రస్తుతానికి ఆశావహులకు సముచిత స్థానం

పాతపట్నం లోకేష్ శంఖారావం సభావేదికపై ఎంజీఆర్

విశాలాంధ్ర-కొత్తూరు : పాతపట్నం నియోజికవర్గం నుండి రానున్న ఎన్నికల్లో టీడీపీ టికెట్‌ను బలంగా ఆశిస్తున్న సామాజికవేత్త మామిడి గోవింద్‌రావు ఎంజీఆర్‌కు మంగళవారం పాతపట్నంలో నిర్వహించిన టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శంఖారావం సభ వేదికపై సముచిత స్థానం లభించింది. ఈ సభ ప్రారంభం వరకు ఎంజీఆర్‌ను వేదికపైకి పిలుస్తారా, పిలవరా అన్న సస్పెన్స్ కొనసాగింది. ఎందుకంటే సిటింగ్ అభ్యర్థి పాతపట్నం టీడీపీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కలమట వెంకట రమణను కాదని తనకు రానున్న ఎన్నికల్లో పార్టీ టికెట్ ఇవ్వాలని ఎంజీఆర్ గట్టిగా కోరుతున్నారు. ఆయనపై రాజకీయ విమర్శలు సాగిస్తున్నారు. దీంతో ఒకే పార్టీ అయినా ఒకే వేదికపై సిటింగ్ అభ్యర్థి కలమట, ఆశావాహులు ఎంజీఆర్‌లు కలిసిన సందర్భాలు లేవని చెప్పాలి. ఇప్పుడు శంఖారావం సభ వేదిక పైకి ఎంజీఆర్‌ను పిలవరని సోషల్ మీడియాలో పోస్టులు వెలిశాయి. ఈసభ ఏర్పాట్లను పార్టీ ఇన్చార్జి కలమట కనుసన్నల్లో జరిగాయి. అందుకే వేదికపైకి ఎంజీఆర్‌ను పిలవకపోవచ్చని కొందరు అనుకున్నారు. ఈయావత్తూ పరిణామాలను ముందుగా పసికట్టిన పార్టీ పెద్దలు ఎన్నికల్లో పార్టీ టిక్కెట్ విషయం పక్కన పెట్టి ప్రస్తుతానికి అశా వాహులు ఎంజీఆర్ ను వేదిక మీదకు రావడానికి. వేదికపైన ఉన్న పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహానికి నివాళు లర్పించడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చి ఉండొచ్చు అని పరిశీ లకులు భావిస్తున్నారు పాలకొండలో టిడిపి టికెట్ ఆశావహులు పడాల భూదేవిని కూడా లోకేష్ శంఖారావం సభా వేదికపైకి ఆహ్వా నించారు. పార్టీ టిక్కెట్‌లు అధికారంగా ప్రకటించేవవరకు ఈమధ్య విభేదాలు ఎందుకులే అన్నట్లు అధినాయకులు వ్యవహరించారని రాజకీయ పరిశీలకులు విశ్లేషస్తున్నారు.

ఆముదాలవలసలో లోకేష్ చేపట్టిన శంఖారావం అట్టర్ ఫ్లాప్

- వైఎస్సార్ సీపీ నాయకులు చింతాడ రవికుమార్

విశాలాంధ్ర-ఆమదాలవలసు: ఆమదాలవలస నియోజకవర్గ పరిధిలో లోకేష్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన శంఖారావం కార్యక్రమం పూర్తిగా విఫల మైందని, ప్రజలెవరూ అంతగా హాజరుకా లేదని, వచ్చిన ఆ కాస్త జనం కూడా లోకేష్ మాట్లాడడం మొదలు కాగానే అక్కడ నుండి వెళ్ళిపోసాగారని వైఎస్సార్ సీపీ నాయకులు చింతాడ రవికుమార్ ప్రకటన లో అన్నారు. రాష్ట్రంలో టీడీపీ పార్టీని ప్రజలు ఎంతగా ఛీత్కరించుకుంటున్నారో తెలియజెప్పేందుకు ఆమదాలవలసలో జరిగిన శంఖారావం కార్యక్రమమే ఒక చక్కని ఉదాహరణని రవికుమార్ అన్నారు. జగనన్న ప్రజలకు అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ముందు టీడీపీ పార్టీ ఎప్పుడో తేలిపోయింద ని, ఆ పార్టీకి లోకేష్ ఒక ఐరన్ లెగ్ అని, లోకేష్ ని ఎల్లో మీడియా ఎంత జాకీలెత్తి లేపినా ప్రజల్లో ఆదరణ లభించ డంలేదని, లోకేష్ కు అంత ఛరిష్మా లేదని చంద్రబాబు కు ఎప్పుడో తెలుసని అందుకే ఈ పొత్తుల పాట పాడుతున్నాడని రవికుమార్ తెలిపారు. ఎన్నికలు సమీపించిన వేళ ఈ శంఖారావం సభలు చూస్తుంటే టీడీపీకి ఘోర పరాజయం తప్పదని ఎవరికైనా తెలుస్తుందని చింతాడ రవికుమార్ ఈ సందర్భంగా అన్నారు.

మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

విశాలాంధ్ర-జలుమూరు/సారవకోట : మండలం అంగూరు గ్రామంలో రూ. 40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, రూ.20.80 లక్షలతో నిర్మించిన వైయస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్, గొర్రిబంద గ్రామంలో రూ. 25 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, రూ . 20.80 లక్షలతో నిర్మించిన వైయస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్, చిన్న కిట్టాలపాడు గ్రామంలో రూ . 20.80 లక్షలతో నిర్మించిన వైయస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్, అలాగే రూ. 21.80 లక్షలతో ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు, నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్, రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్, నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య లు హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు,మండల పార్టీ అధ్యక్షులు వరుదు వంశీకృష్ణ, డిఎల్ డిఎ అధ్యక్షులు సక్క తులసీదాస్, పిఎసిఎస్ అధ్యక్షులు గొల్లంకి వెంకట్రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొంగు కొండయ్య, పారశెల్లి తేజేశ్వరరావు, వైస్ ఎంపీపీలు గునుపురం రామారావు, వెలమల సింహాచలం, కోరాడ అప్పయ్య, యాళ్ల శ్యామ్ సుందర్ రావ్,, కోరుకొండ శంకర్రావు, సూరపు కోటేశ్వరరావు, కొండాల బాబురావు, గద్దిబోయిన గోవిందరావు, తంగి రమణ, మామిడి కాంతారావు, ఢిల్లీ రావు, చలపాక శ్రీనివాసరావు, బాడాన క్రిష్ణారావు, పల్లి క్రిష్ణారావు,గోరాడ అప్పయ్య, యాళ్ల శ్యామ్ సుందర్ రావ్,, కోరుకొండ శంకర్రావు, సూరపు కోటేశ్వరరావు, కొండాల బాబురావు, గద్దిబోయిన గోవిందరావు, తంగి రమణ, మామిడి కాంతారావు, ఢిల్లీ రావు, చలపాక శ్రీనివాసరావు, బాడాన క్రిష్ణారావు, పల్లి క్రిష్ణారావు రావాడ

శ్రీనివాసరావు , రావాడ భాస్కరరావు, రెడ్డి పాపయ్య, రోనంకి ప్రభావతి, నక్క రామరాజు తోపాటు స్థానిక సర్పంచ్, రావాడ శ్రీనివాసరావు తోపాటు స్థానిక సర్పంచ్, ఎంపిటిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టిక్కెట్టుపై బీజేపీ అధ్యక్షురాలితో రాజశేఖర్ చర్చ

విశాలాంధ్ర-జలుమూరు: ఇటీవల విశాఖపట్నంలో పార్టీ సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి తో నరసన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ పై చర్చ సందర్భంగా వాస్తవానికి నరసన్నపేట ఎమ్మెల్యే టికెట్ ఇస్తామంటేనే బిజెపిలో చేరుతామని గతంలో చెప్పటం కూడా జరిగిందని బిజెపి రాష్ట్ర నాయకులు నాయుడు గారి రాజశేఖర్ తెలిపారు. ఆ మేరకు పార్టీలో పురందరేశ్వరి హామీ మేరకు పార్టీలో చేరుతున్నట్లు, అయితే ఇప్పుడు బిజెపి టిడిపి, జనసేన పొత్తులో నా టికెట్ పరిస్థితి ఏమిటి అని మేడంతో చర్చించడం జరిగిందన్నారు. ఏదేమైనా నరసన్నపేట టిడిపి బగ్గు రమణమూర్తికి బదులు మన బిజెపి పార్టీ అభ్యర్థిగా నన్ను ఖరారు చేయాలని స్వయంగా కోరడం జరిగిందన్నారు. ప్రతిసారి నరసన్నపేట బిజెపి అంటూనే కొద్ది రోజుల్లోనే మళ్లీ టిడిపికి వస్తుందని, గతంలో ఇదే పరిస్థితి కొనసాగిందన్నారు. ఈసారి మన బిజెపికి పొత్తులో ప్రస్తుతం ఎమ్మెల్యే కృష్ణ దాస్ పై గెలిచే అవకాశాలు కూడా ఉన్నాయని చెప్పడం జరిగిందన్నారు.

ఈనెల 18 నుంచి శ్రీమహాలక్ష్మి తల్లి జాతర

విశాలాంధ్ర-రణస్థలం : శ్రీ మహాలక్ష్మి తల్లి జాతర ఈ నెల 18 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. జాతర ఏర్పాట్లును జె.ఆర్. పురం సిఐ జి.రామచంద్రరావు, ఎస్ఐ కె.గోవింద రావు మంగళవారం పరిశీలించి ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి నడుకుదిటి ఈశ్వరరావుని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు ఆలయ కమిటీ సభ్యులతో ట్రాఫిక్ ఎటువంటి ఇబ్బంది. లేకుండా, యాత్రికులు సౌకర్యార్థం ఎటువంటి ఇబ్బందులు తలేత్త కుండా ఉండే విధంగా రూట్ మ్యాప్‌పై చర్చించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెలిచేటి రామకృష్ణ, వెలివేటి రాజ రవి చంద్ర, తేజు, వెలిచేటి రాజశేఖర్, మన్నె లక్ష్మి ప్రసాద్, వెలిచేటి రాయుడు, వి.జె.ఎస్.ఎల్.పి.మౌళి, గురాల రఘునాద్, పాల్గొన్నారు.

అలరించిన 'విద్యార్థి మేలుకో' ఏక పాత్రాభినయం

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని పాత కొజ్జిరియా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో మంగళవారం బి.గొనపపుట్టుగ గ్రామానికి చెందిన బాలక లోకనాథం ప్రదర్శించిన విద్యార్థి మేలుకో అనే ఏకపాత్రాభినయం ఎంతగానో ఆకట్టుకుంది. ఈసందర్భంగా మొక్కలు పెంపకం,రహదారి భద్రత నియమాలు,సెల్ ఫోన్ వలన దుష్ప్రభావాలు,మద్యపాన నిషేధం వంటి అంశాలపై ప్రఖ్యాత కళాకారులు బాలక లోకనాథం ప్రదర్శించిన ఏకపాత్రాభినయం విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం ఏకపాత్రాభినయం ప్రదర్శించిన కళాకారుడు లోకనాథంకు ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు ఘనంగా సత్కరించారు.

వరల్డ్ రికార్డు అవార్డు గ్రహీతకు ఘనస్వాగతం

శ్రీనివాస్‌పై పూలవర్షాన్ని కురిపించిన రోటరీ సభ్యులు

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట పట్టణానికి చెందిన రోటరీక్లబ్‌తో పాటు హృదయం ఫౌండేషన్ అధ్యక్షుడు దుద్ది శ్రీనివాసరావు తనదైన శైలిలో గత కొన్నాళ్లుగా చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి హైదరాబాద్‌లో విశ్వగురు వరల్డ్ రికార్డు అవార్డు ఇచ్చి సత్కరించడంతో సోంపేట వచ్చిన దుద్ది శ్రీనివాసరావుకు స్థానిక రోటరీ క్లబ్ ప్రతినిధులు, హృదయం ఫౌండేషన్ సభ్యులు, స్థానికులు పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా మంచి సేవకుడిగా గుర్తింపు పొందుతూ ప్రముఖుల చేతుల మీదుగా వరల్డ్ రికార్డ్ అవార్డు శ్రీనివాస్ పొందడంతో వివిధ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులతో పాటు సోంపేట రోటరీ క్లబ్, హృదయం ఫౌండేషన్ సంఘ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఘనంగా స్వాగతం పలికారు.

ఐక్యమత్యంతో పనిచేయాలి

విశాలాంధ్ర -వజ్రపుకొత్తూరు: రానున్న ఎన్నికల్లో గ్రామంలో ఉన్న వైసీపీ కార్యకర్తలందరు ఐక్యమత్యంతో పని చేసి రాష్ట్రంలో మళ్లీ వైసీపీ పార్టీని, ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డిని, రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజులను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎంపిపి ప్రతినిధి ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్ అన్నారు. మంగళవారం చినవంక పంచాయతీలో వైసీపీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల ముందుకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపైనే ఉందన్నారు. ఎన్నికల సమయం వచ్చింది కాబట్టి ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పాలిస శ్రీనివాసరావు, పిఎసిఎస్ అధ్యక్షులు దువ్వాడ మధు, సాన క్రిష్ణారావు, రెయ్యి శ్రీనివాసరావు, రమేష్, కేశవరావు, దువ్వాడ శ్రీకాంత్, బాలక్రిష్ణ, రమాదేవిలు పాల్గొన్నారు.

అచ్చెన్న, రామన్నలను అత్యధిక మెజారిటీ గెలిపించాలి

తేదేపా అధ్యక్ష, కార్యదర్శులు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : రానున్న ఎన్నికల్లో సైనికుల్లా పని చేసి, మన నాయుకులు కింజరాపు అచ్చెన్నాయుడు, రామ్మోహన్ నాయుడులను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని, సంతబొమ్మాళి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, కార్యదర్శి లు జీరు భీమారావు, రెడ్డి అప్పన్న అన్నారు. మంగళవారం రుంకు హనుమంతుపురం పంచాయతీలో ఇంటింటికీ ప్రచారం నిర్వించారు. తెలుగు దేశం ప్రభుత్వము హాయాంలో ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివారించారు. కుశెట్టి కాంతారావు, ఎన్ని గౌరునాయుడు, ఎన్ని నాగేశ్వర రావు, ఎన్ని డిల్లీశ్వరరారావు, శవ్వాన ప్రసాద్ రావు, పల్లి జోగారావు, వజ్జ వజ్రప్రభాకర్ రావు, బుచ్చ మురళి, అప్పన్న, ఎర్రయ్య, చింతాడ భీమారావు, పిట్ట రాజులు ఆర్ హెచ్ పురం పంచాయతీ నాయకులు కార్యకర్తలు, యువ నాయకులు పాల్గొన్నారు.

పశువులు ప్రసవ వేదనతో బాధపడినప్పుడు డాక్టర్‌కు సంప్రదించాలి

పశువైద్యాధికారి కిరణ్‌కుమార్

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : పశువులు (అవు, గేదే)లు ప్రసవ వేదనతో బాదపడుతున్నప్పుడు గంటల సమయం వృదా చేయకుండా దగ్గరలో ఉన్న పశు వైద్యాధికారులసు సంప్రదించాలని లేకుంటే తల్లి, దూడ మృతిచెందే ప్రమాధం ఉందని కురుడు పశు వైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ అన్నారు. సోమవారం రాత్రి టెక్కలి మండలం నౌపాడ రైల్వేస్టేషన్ (నౌపాడ ఆర్ఎస్) గ్రామానికి చెందిన పాడిరైతు జీరు ప్రసాదరావుకు చెందిన ఒక సంకరిజాతి జర్సీ తొలిసూరి ఆవు రాత్రి 7 గంటల నుంచి ప్రసవవేదనతో బాదపడుతుండగా పక్కన ఉన్న తలగాం గ్రామానికి చెందిన గోపాలమిత్ర ద్రోణాచార్యను పిలిపించగా ఆయన ఆవును సాధారణ ప్రసవానికి ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో ఆయన రాత్రి ఒంటిగంట సమయంలో కురుడు పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్‌కు సమాచారం ఇవ్వగా డాక్టర్ కిరణ్‌కుమార్ వెంటనే స్పందించి ఆవును కుణ్ణంగా పరిశీలించారు. గర్భాశయ ముఖద్వారం చిన్నదిగా ఉండటం వలన లోపల దూడ మెదులుతూ ఉండి చాలా పెద్దదిగా ఉందని బావించి వెంటనే శస్త్రచికిత్స చేశారు. క్షేమంగా మగదూడని తీశారు. ప్రస్తుతం ఆవుదూడ క్షేమంగా ఉన్నాయి. దీంతో పాడిరైతు డాక్టర్ కిరణ్‌కుమార్‌ను అభినందించారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిక

విశాలాంధ్ర -కోటబొమ్మాళి: మండలంలోని పలు పంచాయతీలకు చెందిన వైకాపా కార్యకర్తలు టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో మంగళవారం తన క్యాంపు కార్యాలయం నిమ్మాడలో తెదేపాలో చేరారు. ఈ మేరకు లింగూడు పంచాయతీ రెడ్డిక సున్నాపల్లి గ్రామం నుండి బొంగు సూర్యారావు,10వ వార్డు మెంబరు, పైల డిల్లేశ్వరరావు, బొంగు భరత్ రెడ్డి, మేఘవరం చలపతిరావు, పైల కృష్ణారావు, బొంగు గన్నేరు, బొంగు ఆదినారాయణ ,పైల లక్ష్మణరావు, జనపాన ఆదినారాయణ, గిన్ని శంకర్, బొంగు లక్ష్మణరావు, పైల సింహాచలం, నక్క దుర్గారావు, పైల హరిప్రసాదు, బొంగు బాయిరెడ్డి, పరపటి చిరంజీవులు, ఏదూరు ధర్మారావులతో పాటు పలు కుటుంబాలు ఉన్నారు. అలాగే సంతబొమ్మాళి మండలం కోటపాడు పంచాయతీ నుండి 2వ వార్డు మెంబరు చాట్ల లోకేశ్వరరావు, ఏ.వసంతరావు, ఐ.శాంతారావు, ఎల్.కాంతారావు, ఎన్.ఆదినారాయణతో పాటు పలుకుటుంబాలు చేరారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు జీరు భీమారావు, ఆయా పంచాయతీల టిడిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు. వీరందరికి పార్టీ కండువా వేసి అచ్చెన్నాయుడు పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

మండల అభివృద్ధి పనులపై సమీక్ష

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులతో మండల అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీపీ దాసుతోపాటు ఎంపీడీఓ రామారావు, ఇఓపిఆర్‌డి వెంకటేశ్వర్లు, జెఇ రమేష్, ఎఓ భాస్కరరావు, హౌసింగ్ ఎఈ శివరాం, మండలంలో గల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.